క్లుప్తంగా

బడంగ్‌పేటలో ఎమర్జెన్సీ నంబర్లు

బడంగ్‌పేట్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలో 24 గంటల పాటు ఎమర్జెన్సీ నంబర్లను అత్యవసరం కింద అందుబాటులోకి తీసుకున్నామని ఆపదలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు కోరారు. వర్షాల వల్ల ఎమైనా ఇబ్బందులు కలిగిన చెట్లు విరిగిపడినా, నీరు నిలుచుట, చెట్ల కొమ్మలు విరిగిపడుట, విద్యుత్ అంతరాయాలు తదితర ఎమర్జెన్సీ కోసం ఈ కింది 9666247270, 7981225702, 9966827979 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన



పారిశుద్ధ్య పనుల్లో కార్పొరేటర్ శ్రీవాణి

హుడాకాంప్లెక్స్: ప్లాస్టిక్ వ్యర్థాలతో మురుగు నీటి సమస్య జఠిలమవుతోందని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ఆయా ప్రాంతాల్లో గురువారం ఆమె మాన్సూన్ టీంతో పర్యటించి ముంపు నివారణ చర్యలు తీసుకున్నారు. డ్రైనేజీల్లో చెత్తను తొలగించారు. అంబేద్కర్ నగర్, జింకలబావి కాలనీ, డాక్టర్స్ కాలనీ, క్రాంతినగర్, భగత్‌సింగ్‌నగర్ కాలనీల్లో సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించామని.. మురుగునీటి, వరదనీటి సమస్యకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు.

ఇల్లుకూలిన బాధితుడికి ఆర్థికసాయం అందజేత



శ్రీశైలంగౌడ్‌కు నగదు అందజేస్తున్న ఇస్తారి

మహేశ్వరం: ఆపదలో ఉన్నవారికి తనవంతు సహకారం అందిస్తానని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఇస్తారి పేర్కొన్నారు. మండల పరిధిలోని డబిల్‌గూడ గ్రామానికి చెందిన అల్వాల శ్రీశైలంగౌడ్ ఇల్లు వర్షానికి కూలిపోవడంతో వారి కుటుంబానికి గురువారం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బొర్ర కరుణాకర్, సీనియర్ నాయకులు బాలకృష్ణగౌడ్, భానుప్రకాష్, కృష్ణ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మీర్‌పేట: అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యాన్ని ఎస్‌ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ బద్యానాయక్ కథనం ప్రకారం. రమావత్ శ్రీను, ముడావత్ దేవేందర్ ఆటోలో రేషన్ బియ్యం తరలిస్తున్నారని పక్కా సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు గురువారం సాయంత్రం నందిహిల్స్ రోడ్ నం. 9 వద్ద ఆటోను పట్టుకుని తనిఖీ చేశారు. దేవేందర్ పారిపోగా, రమావత్ శ్రీనుని అదుపులోకి తీసుకుని 17 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఆటోను స్వాధీనం చేసుకుని మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

కేంద్ర పథకాలు ప్రజలకు వివరించండి

బీజేపీ సీనియర్ నేత ఆచారి



ఇంటింటి ప్రచారంలో ఆచారి, నాయకులు

కడ్తాల్: కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి వివరించేందుకే మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత ఆచారి అన్నారు. గురువారం మండల పరిధిలోని గానుగుమార్లతండా, కానుగుబావితండా, అన్మాస్‌పల్లిలో ఆయన పర్యటించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్, మాజీ ఎంపీపీ వీరయ్య, నాయకులు డాక్టర్ రమేశ్, సాయిలాల్, శంకర్ నాయక్, రెడ్యానాయక్, లక్ష్మన్‌నాయక్, రాందాస్, భగీరథ్ ఉన్నారు.

పోల్కంపల్లి కార్యదర్శిపై విచారణకు డీపీఓ ఆదేశం

ఇబ్రహీంపట్నం రూరల్: పోల్కంపల్లి పంచాయతీ కార్యదర్శి వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని రంగారెడ్డి జిల్లా డీపీఓ శ్రీనివాస్‌రెడ్డి ఇబ్రహీంపట్నం ఎంపీఓ లక్పతినాయక్‌కు గురువారం ఫోన్ చేసి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీఓ లక్పతినాయక్ మాట్లాడుతూ.. పోల్కంపల్లి పంచాయతీ వార్డు సభ్యులు 7మంది.. పంచాయతీ కార్యదర్శిపై రూ.4 లక్షల నిధుల్లో అవకతవకలు జరిపాడని ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. రెండు మూడు రోజుల్లో పోల్కంపల్లి గ్రామానికి వెళ్లి పంచాయతీ రికార్డులు పరిశీలిస్తానన్నారు. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

దళితుల అభివృద్ధికి ప్రాధాన్యత

- మంత్రి సబితారెడ్డి
- మహేశ్వరంలో అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ భవన్‌కు స్థలం కేటాయిస్తామని హామీ



మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దళిత నాయకులు

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్.అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ భవన్‌కు స్థలం కేటాయించడంతో పాటు నిధులు మంజూరు చేస్తామని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెంది దళిత నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు నియోజకవర్గ కేంద్రంలో బీఆర్.అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ భవన్‌కు 2 ఎకరాల స్థలం, భవన్ నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని గురువారం మంత్రిని నగరంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ భవన్‌కు విశాలమైన స్థలం కేటాయించడంతో పాటు భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. దళితుల అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సీఎం కేసీఆర్ దేశం మొత్తం గర్వించే విధంగా హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్‌బండ్‌పై రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు.

స్థలం సర్వే చేయాలని ఆదేశం..

దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు దళిత బంధు పథకం కింద రూ.10 లక్షల సహాయం అందించి వారి అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దళితులు గర్వించేదగ్గ విధంగా నియోజకవర్గ కేంద్రంలో అంబేడ్కర్, జగ్జీవన్ భవన్‌కు స్థలం కేటాయించి భవన్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామన్నారు. అనంతరం మహేశ్వరం తహసీల్దార్ మహమూద్ అలీకి ఫోన్ చేసి అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ భవన్‌కు స్థలం గుర్తించి సర్వే చేసి కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు హన్మగళ్ల చంద్రయ్య, దళిత నాయకులు ఆనందం, వత్తుల రఘుపతి, రవికుమార్, రావుగళ్ల బాబు, బాట సురేష్, బాకీ విలాస్, కిష్టయ్య, కుమార్, రమేష్, సత్తయ్య, లాజర్, జంగయ్య, రాజు, కుమార్, నర్సింహ, రమేష్, రవి, యాదయ్య, జంగయ్య, దావిదు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మస్కు నర్సింహ సేవలు ఎనలేనివి

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాంచందర్



కందుకూరు: మస్కు నర్సింహ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కందుకూరు: ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ మూడో వర్ధంతి సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కందుకూరు, నేదునూరు గ్రామాల్లో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాంచందర్ మాట్లాడుతూ.. మస్కు నర్సింహ విద్యార్థి దశ నుంచే ఎస్ఎఫ్ఐ, ఆ తర్వాత సీపీఎం కార్యకర్తగా కందుకూరు మండలంలో పనిచేస్తూ పేదల పక్షాన పోరాటం చేశారని గుర్తు చేశారు. కరువు సమయాల్లో అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి కూలీల కడుపు నింపారన్నారు. కార్మికులు, వ్యవసాయ కూలీల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరించారని, బాలకార్మికులకు విముక్తి కల్పించి వారిని సంక్షేమ హాస్టళ్లలో చేర్పించారని కొనియాడారు. ఎమ్మెల్యేగా గెలిచి కూడా పేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కుమార్, బాల్‌రాజ్, చందు, రాములు, యాదయ్య, జగన్, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో మేయర్ పర్యటన

మీర్‌పేట: ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున గురువారం ఉదయం మీర్‌పేట కార్పొరేషన్ మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, అధికారులు మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందంతో మిథులానగర్, చందన చెరువు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. వరదనీటికి అడ్డంకులు లేకుండా మొక్కలు, ప్లాస్టిక్ కవర్లు, మట్టి ని తొలగించాలని ఈ సందర్భంగా మేయర్ సిబ్బందికి సూచించారు. ఏదైనా అత్యవసరం ఉంటే వెంటనే కార్పొరేషన్ అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ ఏ.వాణి, డీఈ గోపినాథ్‌లు ఉన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించండి

జర్నలిస్టుల పోస్ట్‌కార్డు ఉద్యమం



పోస్టుకార్డులతో జర్నలిస్టులు

హుడాకాంప్లెక్స్: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు, హెల్త్‌కార్డులు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు కటకం సుభాష్ డిమాండ్ చేశారు. ఐజేయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం ముందు పోస్ట్‌కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పలువురు జర్నలిస్టులు సీఎం కేసీఆర్‌కు ఉత్తరాలు రాసి పోస్ట్‌బాక్స్‌లో వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పర్యాయాలు బహిరంగ ప్రకటన చేసినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. వేలాది మంది జర్నలిస్టులు సొంత నివాసాలు లేక అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల కేటాయింపు విషయమై రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీఓను విడుదల చేసి పాత్రికేయులకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు శ్రీనివాసరావు, మధుసూదన్, రాజు, రవీంద్ర, అశోక్‌గౌడ్, భగవంత్‌రావు పాల్గొన్నారు.

పందుల బెడదను నివారించండి

మున్సిపల్ కమిషనర్‌కు శ్రీనిలయ కాలనీవాసుల వినతి



కమిషనర్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లోని శ్రీనిలయ టౌన్‌షిప్ కాలనీలో పందుల బెడద ఎక్కువగా ఉందని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కాలనీవాసులు.. మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావుకు వినతి పత్రం అందించారు. కాలనీలో పందుల బెడద ఎక్కువయ్యిందని అన్నారు. రోడ్లపై, ఇంటి ముందు డ్రైనేజీలు తవ్వేసి పాడు చేస్తున్నాయని తెలిపారు. వర్షాలు కురుస్తుండటంతో అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని.. పందుల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ల సమస్య పరిష్కరించడానికి రూ.1.20 కోట్లు మంత్రి సబితారెడ్డి మంజూరు చేశారని అందుకు సహకరించిన మేయర్ చిగురింత పారిజాతకు, స్థానిక కార్పొరేటర్ అర్జున్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా పనులు పూర్తిచేయాలని కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గోపాల్‌రెడ్డి, వెంకటేష్‌చారి, విక్రంరెడ్డి, వెంకటేష్ గుప్త, వెంకటేశ్, శ్రీనివాస్‌రాథోడ్, రాందాస్ తదితరులున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



పులిందర్‌వాగు బ్రిడ్జిని పరిశీలిస్తున్న కమిషనర్ వెంకట్రావ్

తుక్కుగూడ: వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రావ్ సూచించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పలు రహదారులు, వీధులు, సర్దార్‌నగర్–రావిర్యాల మధ్య ఉన్న పులిందర్ వాగు బ్రిడ్జిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన కూడళ్ల వద్ద వరద నీరు నిల్వకుండా సంరక్షణ చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు అత్యవసరం ఉంటే తప్ప బయటికి రావద్దన్నారు. శిథిలావస్థకు చేరుకున్న పురతాన భవనాలు ఉంటే తమకి సమచారం ఇవ్వాలన్నారు. వార్డుల వారీగా సహాయక చర్యలు అందించడానికి టీమ్ సభ్యులను ఏర్పాటు చేశామన్నారు. తక్షణ సహాయం కోసం అత్యవసర సెల్ నంబర్ 99856 81349, 90103 14956లో సంప్రదించాలన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ సుమన్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, జంగయ్య, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

స్వరాష్ట్రంలో రాయితీలన్నీ ఎత్తేశారు



సమావేశంలో మాట్లాడుతున్న చింతల రామచంద్రారెడ్డి

మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి

యాచారం: సీఎం కేసీఆర్ రైతుబంధు పథకం ఇచ్చి మిగితా రాయితీలు అన్నీ బంద్ చేసి రైతులను మోసం చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం, కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో గురువారం యాచారం రైతువేదికలో ప్రధాని నరేంద్రమోదీ రాజస్థాన్ రాష్ట్రంలోని సికిర్ ప్రాంతం నుంచి ఎరువుల దుకాణాలను కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేసే ప్రసంగాన్ని విన్నారు. ప్రసంగం విన్న అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ సర్కార్ రైతులను మోసం చేయడమే లక్ష్యంగా కుట్రలు చేస్తుందని అన్నారు. ధరణి పోర్టల్ తెచ్చి రైతులను దగా చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రతీయేటా మూడు దఫాలుగా రూ.రెండు వేల చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య, బీజేపీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, ప్రతాప్, అర్జున్‌రెడ్డి, అశోక్‌గౌడ్, దయానంద్‌గౌడ్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బీజేపీ యాచారం మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు జంగయ్యగౌడ్, విజయకుమార్, రాజు, నరేష్, లక్ష్మణ్, హరికిషన్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పొంగిన వాగులు, వంకలు

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- అలుగుపారిన చెరువులు
- పరిస్థితిని సమీక్షించిన నేతలు, అధికారులు



మహేశ్వరం: దుబ్బచర్ల-మన్సాన్‌పల్లి రోడ్డుపై వరదను పరిశీలిస్తున్న రఘుమారెడ్డి, అధికారులు

మహేశ్వరం: అల్పపీడన ప్రభావంతో గత కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మహేశ్వరం మండలంలోని పలు గ్రామాలు, గిరిజన తండాల్లో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మండలంలో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు 10.4 మి.మీ వర్షపాతం నమోదైంది. కల్వకోల్, కోళ్లపడకల్, అమీర్‌పేట్, కొత్వాల్ చెరువు, దుబ్బచర్ల చెరువుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరాయి. కల్వకోల్ చెరువులోకి భారీగా నీరు రావడంతో అలుగుపారాయి. చెరువులు, కుంటలు మత్తడి దూకుతున్నాయి. పలుచోట్ల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కోరుపోలు రఘుమారెడ్డి పేర్కొన్నారు. డబిల్‌గూడ, దుబ్బచర్ల, సుభాన్‌పూర్, కల్వకోల్ గ్రామాల్లో ఆయన ఎంపీడీఓ, సీఐతో కలిసి పర్యటించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఎవరూ నివాసం ఉండొద్దని సూచించారు. విద్యుత్ స్తంభాల దగ్గర జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నర్సింహ, సీఐ ముని, ఎంపీఓ రవీందర్‌రెడ్డి, కల్వకోల్ సర్పంచ్ థామస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు రామిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

అలుగుపారిన జల్‌పల్లి చెరువు

పహాడీషరీఫ్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో జల్‌పల్లి మున్సిపాలిటీలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జల్‌పల్లి పెద్దచెరువు పూర్తిగా నిండి అలుగు పారింది. మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ సతీష్ గురువారం చెరువు పరిసరాల్లో పరిస్థితిని సమీక్షించారు. కట్టపైకి ప్రజలెవరూ వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. నిండుకుండలా మారిన ఉస్మాన్‌నగర్‌లోని బురాన్‌ఖాన్ చెరువును జల్‌పల్లి కమిషనర్ వసంత పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది మ్యాన్‌హోళ్లు తెరిచి నీరు వెళ్లేలా చర్యలు చేపట్టారు.



మహేశ్వరం: కల్వకోల్ చెరువును పరిశీలిస్తున్న సర్పంచ్ థామస్‌రెడ్డి



మహేశ్వరం: సుభాన్‌పూర్‌లో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న నాయకులు



పహాడీషరీఫ్: జల్‌పల్లి చెరువు వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్న డీసీపీ శ్రీనివాస్

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు గురువారానికి 25వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని శ్రీనివాసురెడ్డి సందర్శించి మద్దతు తెలిపారు. మాజీ సర్పంచ్ జంగమ్మ, మైస య్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర్, డేవిడ్, నాయకులు పవన్ వాల్మీకి, పాండు, ఏకోప్, లక్ష్మణరావు, ఎల్లోజి, వెంకటయ్య, దాసు, రాములు, చంద్రయ్య, నర్సింహ, పెద్దయ్య, యాదయ్య, రేణురెడ్డి పాల్గొన్నారు.

మండల సర్వేయర్‌గా వెంకటేశ్

తలకొండపల్లి: తలకొండపల్లి మండల సర్వేయర్‌గా వెంకటేశ్ నియమితులయ్యారని డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ గురువారం తెలిపారు. ఇప్పటివరకు ఇతను జిల్లా ఏడీ, సర్వే అండ్ రికార్డ్స్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇన్‌చార్జి సర్వేయర్‌గా ప్రతినెలా 15రోజుల పాటు మండలంలో పనిచేయనున్నారని డిప్యూటీ తహసీల్దార్ చెప్పారు.

'ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలి'

వనస్థలిపురం: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి, తమకు ప్రభుత్వం నేరుగా వేతనం ఇచ్చేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు గురువారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రియ, ఆర్ఎంఓ డాక్టర్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన సూపరింటెండెంట్, ఆర్ఎంఓలు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి న్యాయ జరిగేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకం బిక్షపతి, అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ శాంతికుమార్, తెలంగాణ వెల్‌నెస్ సెంటర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రిజ్వాన్ మహమ్మద్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్‌కు చెందిన అంజయ్య (63) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. సర్పంచ్ కిష్టమ్మ, మాజీ ఎంపీటీసీ యాదయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అందజేసిన రూ.3000, వ్యక్తిగతంగా సర్పంచ్ రూ.1000 అందజేశారు. కార్యక్రమంలో కృష్ణ, రామచంద్రయ్య, పర్వతాలు, కిష్టమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ముంపు నివారణలో ప్రభుత్వం విఫలం

కాంగ్రెస్ నేత దేప భాస్కర్‌రెడ్డి



డ్రైనేజీని పరిశీలిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

హుడాకాంప్లెక్స్: హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మారుస్తామని గొప్పలు చెప్పున్న బీఆర్‌ఎస్ నేతలకు కాలనీల్లో పారుతున్న మురుగు కనపడటం లేదా అని కాంగ్రెస్ సీనియర్ నేత దేప భాస్కర్‌రెడ్డి విమర్శించారు. గురువారం సరూర్‌నగర్ డివిజన్ పరిధి డాక్టర్స్‌కాలనీ, జింకలబావికాలనీ, భగత్‌సింగ్‌నగర్‌లో ఆయన పర్యటించారు. వారం రోజులుగా ఇక్కడ ప్రజలు వరదనీటితో ఇబ్బందులు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యేగానీ, కార్పొరేటర్ గాని స్పందించడం లేదని.. అధికారులు సైతం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమన్నారు. నేటికీ గతంలో కాంగ్రెస్ పార్టీ వేసిన కాలువలు, డ్రైనేజీలు మాత్రమే ఉన్నాయని.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. వెంటనే సమస్య పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, రాముగౌడ్, ఇమ్రాన్‌అలీ, భాస్కర్, ఖలీల్, సంతోష్‌కుమార్, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముంపు నివారణ చర్యలు తీసుకుంటాం

కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

బడంగ్‌పేట్: బడంగ్‌పేట కార్పొరేషన్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు కాలనీలు వరదల్లో చిక్కుకున్నాయి. ముఖ్యంగా 1వ డివిజన్‌లోని సీతాహోమ్స్, సాయిక్రిష్ణ, నవయుగ కాలనీ, సాయి బాలాజీ కాలనీల్లో భారీగా వరదనీరు చేరాయి. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ పెద్ద బావి శ్రీనివాస్‌రెడ్డి వరద నియంత్రణ చర్యలు చేపట్టారు. మ్యాన్‌హోళ్లను తెరిపించి సాఫీగా వరదనీరు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ కాలనీల మీదిగా పెద్ద చెరువులోకి అలాగే జీహెచ్ఎంసీ ట్రంక్‌లైన్‌లోకి వరదనీటి పైప్‌లైన్లు మంత్రి సబితారెడ్డి సహకారంతో పూర్తి చేయడంతో కాలనీల్లో అతిపెద్ద వరద ముంపు తప్పిందని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. నాలాల వద్ద పేరుకుపోయిన చెత్త, వ్యర్థ పదార్థాలను శానిటేషన్ సిబ్బంది సహాయంతో తొలగించి వరదనీరు ఇళ్లల్లోకి రాకుండా చర్యలు తీసుకున్నారు. ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. గత ఏడాది ఈ కాలనీల్లో ఒక అంతస్తులోపు వరద నీరు చేరడంతో ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిన సంగతి గుర్తున్నదని ఈసారి ఆ సమస్యను 80శాతం వరకు తగ్గించామని అన్నారు. వరదలు తగ్గుముఖం కాగానే మిగిలిన పని పూర్తిచేసి శాశ్వత పరిష్కారం అవుతుందని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడు కలాం

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



కలామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

కడ్తాల్: భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడిగా, యువతకు స్ఫూర్తి ప్రధాతగా భారతరత్న, దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నిలిచారని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకుని గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, హరిచంద్, సులోచన తదితరులు ఉన్నారు.